క్లుప్తంగా

కల్వర్టు కింద మట్టి తొలగింపు



సాక్షి ఎఫెక్ట్..

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : భారీవర్షాలకు మండల కేంద్రంలోని 161 జాతీయ రహదారి కింద ఉన్న కల్వర్టు పూర్తిగా మట్టితో ముసుకుపోవడంతో హైవే పక్కన ఉన్న పంట పొలాలు పూర్తిగా నీట మునిగిపోయాయని శనివారం 'సాక్షి'లో కథనంప్రచురితమైన విషయం విదితమే. కథనానికి స్పందించిన అధికారులు హైవే అధికారులు స్పందించి ఆదివారం హైవే కింద ఉన్న కల్వర్టులో మట్టిని జేసీబీ సాయంతో మట్టిన తొలగించారు. దీంతో పొలాల్లో నిలిచిన నీరు తొలగిపోయింది. దీంతో స్థానిక రైతులు 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలియజేశారు.

'రైతు బీమా'కు దరఖాస్తు చేసుకోవాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : 2024 జూన్ 28వ తేదీలోపు కొత్తగా పట్టాపాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని తాడ్వాయి ఏవో శ్రీకాంత్ తెలిపారు. ఆసక్తిగల వారు పట్టా పాస్‌పుస్తకం, నామినేషన్‌ఫాం(దరఖాస్తు ఫాం), పట్టాదారు ఆధార్ కార్డు, బ్యాంకుఖాతా పాస్‌బుక్, నామినిఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్‌లతో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

రేషన్‌షాపుల కోసం..

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని మూడు గ్రామాలలో ఖాళీఉన్న రేషన్ షాపుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ రహీమొద్దీన్ తెలిపారు.నందివాడ 24నంబరు షాపు (బీసీ), ఎర్రాపహాడ్‌లోని 14నంబరు షా పు (ఓసీ జనరల్), కనకల్‌లోని 19నంబరుషాపు (ఓసీ-జనరల్) కేటాయించారన్నారు. ఈనెల 31వతేదీలోపు దరఖాస్తులుచేసుకోవాలన్నారు.

కుక్కల బెడద లేకుండా చేయాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో తరచుగా కుక్కలు దాడులు చేసి గాయ పరుస్తున్నాయని, వెంటనే అధికారులు స్పందించి కుక్కల దాడులను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండలంలోని ఎర్రాపహాడ్, దేమికలాన్, కృష్ణాజీవాడి, కరడ్‌పల్లి, సోమారం తదితర గ్రామాలల కుక్కలు దాడులు చేసి ప్రజలను గాయపర్చడంతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ప్రతి గ్రామంలో గల చికెన్ సెంటర్ యజమానులు, నిర్వాహకులు కోళ్ల వ్యర్థాలను రోడ్లు, గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నారని, వాటిని తింటున్న కుక్కలు వింతగా ప్రవర్తిస్తున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. మండలంలోని కరడ్‌పల్లి, తాడ్వాయి శివార్లలో పశువుల పాకలో ఉంచిన మేకలు, గొర్రెల పిల్లలు, లేగదూడలపై దాడిచేస్తున్నాయి.

ప్రజలకు సేవ చేయడం అదృష్టం



భిక్కనూరు : ప్రజలకు ప్రజాప్రతినిధిగా సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని జంగంపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు అత్తెల్లి యశోద అన్నారు. ఆదివారం గ్రామంలో వీడీసీ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. పదవీకాలంలో ప్రజల సహకారంతో ఎంతో అభివృద్ధి చేశానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీపీ సిద్దరాములు నేతలు బాలకృష్ణా గౌడ్, శ్రీనివాస్, రాము,బాబు, రమేష్, నర్సింలు, సిద్దరాములు, లక్ష్మి, మమత పాల్గొన్నారు.

కాలువ కాదు రోడ్డే..



బాన్సువాడ రూరల్ : మండలంలోని బుడ్మి గ్రామంలో రోడ్లు అధ్వానంగా మారాయి. గ్రామంలోని ప్రవేశించగానే భవానీమాత గుడి సమీపంలో రోడ్డుపై ఎక్కువగా వర్షం నీళ్ల నిలుస్తున్నాయి. వర్షంనీటి ప్రవాహానికి డ్రెయినేజీ లేకపోవడంతో నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందుతున్నాయి.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



భిక్కనూరు : రైతులకు రుణమాఫీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఆదివారం అంతంపల్లిలో పాలాభిషేకం చేశారు. అనంతరం చౌరస్తా వద్ద పటాకులు కాల్చి ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు జీడి భూపాల్, నేతలు సంజీవరెడ్డి, గంగారెడ్డి, రాజేందర్‌రెడ్డి, స్వామి, దశరథం, పిట్ల నారాయణ, పెద్దరాములు, సిద్దగిరిలు పాల్గొన్నారు.



రామారెడ్డిలో వ్యాస మహర్షి జయంతిని నిర్వహిస్తున్న గంగపుత్ర సంఘం సభ్యులు



నస్రుల్లాబాద్‌లో సాయిబాబాకు భక్తుల పూజలు



నెల్లి సాయి ఆలయంలో ఎమ్మెల్యే పోచారం..



లింగంపేట సాయిబాబా ఆలయంలో..



పిట్లం సాయిబాబా ఆలయంలో..

ఘనంగా గురుపౌర్ణమి

జిల్లావ్యాప్తంగా గురుపౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సాయిబాబా, ఇస్కాన్ ఆలయాల్లో సత్యనారాయణ వ్రతాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కామారెడ్డి పట్టణంలో యోగా గురువులను సన్మానించారు.

– సాక్షి నెట్‌వర్క్



పట్టణంలో దత్తాశ్రమంలో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని సన్మానిస్తున్న ప్రతినిధులు



ఎల్లారెడ్డిలోని సాయిబాబా ఆలయంలో సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు



కామారెడ్డిలోని ఇస్కాన్ టెంపుల్‌లో..



మద్నూర్‌లో బాబా ఆలయంలో..



కామారెడ్డిలో యోగా గురువులు అంజయ్యగుప్తా, యెల్లంకి సుదర్శన్‌కు సన్మానం



సరస్వతి ఆలయంలో..



ఎల్లారెడ్డిలో దత్త ఆశ్రమంలో..



తాడ్వాయిలో శబరిమాత ఆశ్రమంలో..



కామారెడ్డి పట్టణంలో యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డిని సన్మానిస్తున్న ప్రతినిధులు



నిజాంసాగర్‌లో..



బూర్గుల్ సాయిబాబా ఆలయంలో..

పొంచి ఉన్న ప్రమాదం



సర్వీస్ రోడ్డు పక్క నిలిచిన నీరు



నీటి ప్రవాహం కోసం ఏర్పాటు చేసిన చిన్న పైపు

- నిర్మాణంలో గంగమ్మ వాగుపై వంతెన
- వర్షాలతో ప్రమాదకరంగా సర్వీస్ రోడ్డు
- వరద వస్తే రాకపోకలకు ఇబ్బందే..

రామారెడ్డి : గత రెండు రోజులుగా రామారెడ్డి మండలంలో కురుస్తున్న వర్షాలకు గంగమ్మ వాగులోకి నీళ్లు చేరాయి. గంగమ్మ వాగు వంతెన నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో వాగులో నుంచి సర్వీస్ రోడ్డును నిర్మించి కామారెడ్డికి రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఈ రోడ్డు వెంట రాత్రి పగలు వాహనాల రాకపోకలు రద్దీగా ఉంటాయి. వంతెన పక్క నుంచి ఏర్పాటుచేసిన సర్వీస్ మట్టి రోడ్డు సరిగా ఏర్పాటు చేయకపోవడంతో నీళ్లు ఓవైపు ఆగిపోయాయి. వర్షం ఎక్కువైతే సర్వీస్ రోడ్డుపై నుంచి నీళ్లు పొంగి ప్రవహించే ప్రమాదం ఉంది. రోడ్డుకు ఇరువైపులా కూడా ఎలాంటి ప్రమాద బోర్డులను కూడా ఏర్పాటు చేయకపోవడంతో రాత్రివేళలా సర్వీస్ రోడ్డు వెంట నీటి ప్రవాహ పేరిగితే వాహనదారులు ప్రమాదం పొంచి ఉంది. సంబంధిత అధికారులు స్పందించి సర్వీసు రోడ్డును పునర్ధరించడంతో పాటు ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. బ్రిడ్జి నిర్మాణం పనుల్లో ఆలస్యం కాకుండా పూర్తిచేయాలని గతంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశించిన పనులు ఇంకా నత్తనడకన కొనసాగుతూ ఉండడం పై ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా రామారావు మహరాజ్ జయంతి



బేగంపూర్ తండా జగదాంబ దేవి ఆలయంలో రామారావు మహరాజ్ చిత్రపటానికి పూజలు

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : బంజారాల ఆధ్యాత్మిక ధర్మ గురు సంత్ రామారావు మహరాజ్ జయంతిని అధివారం మండలంలోని బేగంపూర్ తండాతో పాటు వివిధ గిరిజన తండాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన మార్గం అనుసరణీయమన్నారు. ఆలయాల వద్ద మహబోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు.



బాన్సువాడలో..

బాన్సువాడ : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ రాంరామ్ మరాజ్ జయంతిని ఆదివారం బాన్సువాడలో ఘనంగా నిర్వహించారు. గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో సాయికృపా నగర్ కాలనీ వద్ద ఉన్న రాంరామ్ మరాజ్ విగ్రహానికి పూజలు చేశారు. ఫంక్షన్‌హాల్‌లో బోగ్ బండార్ నిర్వహించారు. గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్ వ్యవ స్థాపకులు నరేష్ రాథోడ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

19 ఏళ్లపాటు సేవలు..

బాన్సువాడ : బాన్సువాడలో ఏరియా ఆస్పత్రిలో సూపరింటెండెంట్‌గా 19 ఏళ్ల పాటు విధులు నిర్వహించిన శ్రీనివాస్‌ప్రసాద్ శుక్రవారం బదిలీ అయ్యారు. వైద్య ఆరోగ్య కమిషనర్ బోధన్‌కు అయనను బదిలీ చేశారు. ఆయన హయాంలో బాన్సువాడ ఆస్పత్రి పది సార్లు ఉత్తమ ఆస్పత్రిగా ఎంపికైంది. ఆరుసార్లు కాయకల్ప అవార్డు రావడానికి ఆయన కృషి చేశారు. బాన్సువాడ ఆస్పత్రికి జాతీయ స్థాయిలో అవార్డు రావడానికి ఆయన కృషి చేశారు. ఆయన బదిలీని రద్దు చేయాలని పలువురు కోరుతున్నారు. ఆస్పత్రిలో వైద్యురాలు సుధ మల్కాజిగిరి ఆస్పత్రికి బదిలీ అయ్యారు.



శ్రీనివాస్‌ప్రసాద్

భక్తిశ్రద్ధలతో బోనాలు..



శెట్పల్లి సంగారెడ్డి గ్రామంలో ముత్యాల పోచమ్మకు బోనాలు ఊరేగిస్తున్న గ్రామస్తులు

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని శెట్పల్లిసంగారెడ్డిలో ఆదివారం గ్రామస్తులు ముత్యాల పోచమ్మకు బోనాలు ఊరేగించారు. ఆషాఢం సందర్భంగా ప్రతీ ఏటా ముత్యాల పోచమ్మకు బోనాలు సమర్పించడం ఆనవాయితీ. ప్రధాన వీధుల గుండా డప్పు వాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలతో అంగరంగ వైభవంగా బోనాలు ఊరేగించారు.

బీబీపేట : మండల కేంద్రంలోని మహంకాళి అమ్మవారికి ఆదివారం బోనాలు తీశారు. ఆలయం వద్ద ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రంగం ఎక్కి భవిష్యవాణి వినిపించారు. అనంతరం బైండ్లోళ్ల ఆటపాటలతో అలరించారు.



బీర్కూర్‌లో బోనాలు తీస్తున్న మహిళలు

కామారెడ్డి అర్బన్ : స్థానిక పాత బస్టాండ్ ప్రాంతం మున్నూరుకాపు సోమన్నగారి సంఘం ఆధ్వర్యంలో శ్రీపోచమ్మ, పెద్దమ్మ అమ్మవార్లకు ఆదివారం బోనాలు ఊరేగించి సమర్పించారు. సంఘం నాయకులు ఎస్.రాజు, నర్సింలు, రాజేష్, శంకర్, 49వ వార్డు కౌన్సిలర్ ఎండి.ఇసాక్ షేరు పాల్గొన్నారు.

బాన్సువాడ : మండల కేంద్రంలో ఆదివారం కొఠారి మైశమ్మ బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. పీఎస్ఆర్ డబుల్ బెడ్ రూం కాలనీలో కొలువైన కొఠారి మైశమ్మకు మహిళలు బోనాలు సమర్పించారు. మాజీ ఎంపీటీసీ సుధాకర్‌యాదవ్, మాజీ వార్డు సభ్యులు వీరేశం తదితరులున్నారు.

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో ఆదివారం రేణుక ఎల్లమ్మ ఆలయంలో భక్తులు బోనాల పండుగను నిర్వహించారు. బోనాల పండగ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. ఒడిబియ్యం పోశారు.



బీబీపేటలో..



కామారెడ్డి పట్టణంలో..



ఎల్లారెడ్డి రూరల్‌లో..

నూతన కార్యవర్గం ..

నెహ్రూ యూత్ క్లబ్ కార్యవర్గం



భాను చందర్

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామ నెహ్రూ యూత్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కాసర్ల భానుచందర్, ఉపాధ్యక్షుడిగా అరవింద్, ప్రధాన కార్యదర్శిగా గణేష్, రాజ్ కుమార్, కోశాధికారిగా వరకూటి బాల్ రెడ్డిలు ఎన్నికయ్యారు.

తెలంగాణ ఉద్యమకారుల సంఘం..



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రానికి చెందిన బంటు భూమేశ్ తెలంగాణ ఉద్యమ కారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు.

అయోధ్య యూత్ క్లబ్ కార్యవర్గం..



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి అయోధ్య యూత్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుంకోజి భాను ప్రకాష్, ఉపాధ్యక్షుడిగా లాండే సంజీవరావు, కోశాధికారిగా చెట్కూరి(గండాల) రవి, సెక్రటరీగా పీఠం సుమన్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల కాలనీ అభివృద్ధి కమిటీ..



కామారెడ్డి రూరల్ : పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల కాలనీ అభివృద్ధి కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సిద్దిక్ బాయ్, అధ్యక్షుడిగా దుర్గల్ల రాజు, ఉపాధ్యక్షుడిగా షానవాజ్‌ఖాన్, క్యాషియర్‌గా అమృతం భాస్కర్, ఉమ్మడి క్యాషియర్‌గా జంగం స్వామి, ఎక్బాల్, కార్యదర్శిగా అహ్మద్, జాయింట్ కార్యదర్శిగా బబ్లు, ట్రెజరీగా తాజొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా నర్సారెడ్డి



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : సదాశివనగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా కొప్పుల నర్సారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధానకార్యదర్శిగా కమలాకర్ రావు, కోశాధికారిగా వైట్ల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

కామారెడ్డి దుస్తుల వర్తక సంఘ కార్యవర్గం



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి దుస్తుల వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడిగా గడిల నర్సింలు, అధ్యక్షుడిగా తాటిపాముల సందీప్, ఉపాధ్యక్షులుగా సూరంబా లకిషన్, ఎల్‌వీ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా గుజ్జ రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి భరత్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా సామల దామోదర్, జి రాజ్‌కుమార్, కోశాధికారిగా మదాసు వెంకటేశం, మీ డియా ఇన్‌చార్జీగా గర్ధాస్ శేఖర్ ఎన్నికయ్యారు.

సంక్షిప్తం

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

రాజంపేట : సైబర్ నేరస్తులతో జాగ్రత్తగా ఉండాలని రాజంపేట ఎస్సై సంపత్ పేర్కొన్నారు. ఆదివారం సమావేశంలో మాట్లాడారు. రైతుల రుణమాఫీ కావడంతో సైబర్ నేరస్తులు 'ఏపీకే' ఫైల్స్ పేరుతో, రైతుల రుణం మాఫీ అయ్యిందని వాట్సప్‌లో ఎస్సెమ్మెస్‌లు పంపుతున్నారని వాటిని ఓపెన్ చేయవద్దన్నారు. ఎవరైనా మోసానికి గురైతే 1930కు ఫోన్ చేయాలన్నారు.

మండలానికి బదిలీపై వచ్చిన నూతన కార్యదర్శులు

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని ఆయా గ్రామాలకు నూతన కార్యదర్శులు బదిలీపై వచ్చి విధుల్లో చేరినట్లు ఎంపీడీవో నరేష్ తెలిపారు. మమత (రాంపూర్), అంజిబాబు(ఒంటర్‌పల్లి), జనార్ధన్(బాయంపల్లి), ఓంకార్‌గౌడ్(అయ్యపల్లి), నవాబ్‌షరీఫ్(భవానిపేట), రవి(శెట్పల్లి), రమేశ్(బోనాల్), సంతోష్‌కుమార్(కోమట్‌పల్లి), కళ్యాన్(జగదాంబతండా), రాజు(బాణాపూర్), లావణ్య(మాలపాటి), భాగ్యలక్ష్మి (అయ్యపల్లితండా), సౌమ్య(కన్నాపూర్), యాసుబ్(ఎల్లారం) 14 జీపీల్లో విధుల్లో చేరినట్లు ఆయన పేర్కొన్నారు.

వైద్యాధికారి బదిలీ



మాచారెడ్డి : మండల వైద్యాధికారి సతీష్ కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ వెళ్లారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ మాట్లాడుతూ ఐదేళ్లుగా తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

కాసుల బాల్‌రాజ్‌కు సన్మానం



బాన్సువాడ రూరల్ : మండలంలోని చిన్న రాంపూర్ గ్రామానికి చెందిన పలువురు గ్రామపెద్దలు ఆదివారం బాన్సువాడలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజును కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పరిగె మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అంజయ్య, హనుమాన్ మందిరం చైర్మన్ సాయిలు తదితరులున్నారు.

ధర్మారావ్‌పేట్ వాసికి ఉత్తమ రక్తదాత అవార్డు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని ధర్మారావ్‌పేట్‌లోని సామల సంతోష్‌రెడ్డికి ఉత్తమ రక్తదాత అవార్డు దక్కింది. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ 11వ వార్షికోత్సవం సందర్భంగా ఈ అవార్డులను అందజేసినట్లు తెలిపారు. సంతోష్ రెడ్డి 42 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు.

మార్పు బాలికలతోనే సాధ్యం



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : సమాజంలో మార్పు బాలికలతోనే సాధ్యమని ఎన్జీవో వాయిస్ ఫర్ గర్ల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనూష అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కౌమారదశలో అమ్మాయిలు తమ కోసం, తమ కుటుంబాల కోసం సరైన నిర్ణయాలను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సావిత్రి, పుష్ప తదితరులున్నారు.